## రోమియోలా
## వెంటపడిన వాడి
## ప్రేమలో పడిన
## ఆమె కోల్పోయింది?

# ఆకర్షణ

యార్లగడ్డ
సరోజినిదేవి
కథ

"హలో!..."

అన్న మృదుమధురమైన పలకరింపు విన్న రేఖ చప్పున తలతిప్పి వెనుతిరిగి చూసింది.

అందమైన యువకుడు బాగీ ఫాంటుకి ఇన్‌షర్ట్ చేశాడు. వొక్కుల జుత్తు అవటం వలన చిందరవందరగా వున్నట్లున్నది క్రాఫింగ్.

కూలింగ్ గ్లాసు ఒక చేత్తోను, మరో చేత్తో కర్చీఫ్ పట్టుకుని వున్నాడు.

అతని వాలకం, ఆ నవ్వుని చూస్తుంటే రేఖకి చిరాకు కలిగింది. వెంటనే తల తిప్పుకుంది కోపంతో.

"బస్టాపుల్లో యిదొక న్యూసెన్సు.. ఈ మధ్య పోకిరీల బెడద ఎక్కువయిపోయింది.."

తనలో తను అనుకుంటున్నాననుకుంటూ పైకే అనేసింది.

"నేను అలాంటి వాడిని కాదండీ! మీ జేబు రుమాల పడిపోతే తీశాను మీకు యివ్వాలని! మీరేమో అపార్థం చేసుకుంటున్నారు!" అంటూ జేబు రుమాల రేఖ కళ్లముందు చేత్తో ఊగించుతూ చూపించాడు.

"అది నా జేబు రుమాల కాదు మిస్టర్!.." అంది కావాలనే!

తనిప్పుడు ఆ జేబు రుమాలా తీసుకుంటే పరిచయం పెరుగుతుంది. అలా పరిచయం పెంచుకోవటానికే పనీపాటూ లేని యిలాంటివాళ్లు బస్టాండ్‌లలో కాపు వేసుకుని వుంటారు. ఎవరిది ఏ వస్తువు దొరుకుతుందా అని కాపలా కాస్తారు. ఇవాళ కర్చీఫ్



తీసియిస్తాడు. రేపు యింకొకటి పడిపోయిం ది నీదేనంటాడు. నిజానికి ఆ జేబు రుమాలా తనదే! అతని చేతుల నుంచి తీసుకోటం యిష్టం లేక అలా కావాలనే అబద్ధం ఆడింది.

''మీ పేరు రేఖ, బి.ఎ. ఫైనలియర్‌లోకి వచ్చారు. కోటీ ఉమెన్స్ కాలేజీలో చదువు తున్నారు. రోజా లూనా మీద వెళ్లేవారు.

అది గారేజీకి వెళ్లటం వలన మీరు బస్సులో వచ్చారు. మీ నాన్నగారు పోలీస్ కమీషనర్! మీరు వుండేది శ్రీనగర్ కాలనీ!... ఆ జేబు రుమాల మీద 'రేఖ' అని అందంగా ఎంబ్రాయిడరీ చేసి వున్నది. కాదంటే నిక్షేపంగా మీ గుర్తు కోసం సదా నా జేబులోనే వుంచుకుంటాను... మీకు అభ్యంతరం లేకపోతే!'' అని తాను అంటూనే వున్నాడు. తన బస్సు రావటంతో జేబు రుమాలా బాగీఫాంటు జేబులో పెట్టుకుని రేఖకి చెయ్యి ఊపి బస్సు ఎక్కేశాడు.

హమ్మయ్య! వెళ్లిపోయాడు... తను అబద్దం ఆడుతోందని కనిపెట్టేశాడు. తన వివరాలన్నీ ఏకరువు పెట్టాడంటే? అతనికి తన తండ్రి సంగతి, తను ఏం చదివేదీ తెలిసిందంటే? అతను వుండేది శ్రీనగర్ కాలనీలో అయివుంటుంది. అదయినా పక్కయిల్లో, వెనుక బజారులోని యిల్లో అయివుంటుంది. అతనికి యిన్ని డీటేల్సు తెలిసినవంటే తన తండ్రి తమ బాగా తెలిసి అయినా వుండాలి!

తనకు మగవాళ్లతో మాట్లాడాలంటేనే తగని చిరాకు.

బస్సులో అయితే అందరినీ నెట్టుకుంటూ లోపలికి వెళ్లాల్సి వస్తుందని తండ్రితో పోట్లాడి లూనా కొనిపించుకుంది.

ట్రాఫిక్ రష్‌లో నువ్వు లూనాని నడపలేవని తండ్రి ఎంత వాదించారు?.. అయినా తన మాటే నెగ్గింది.

అసలు డాడీ తన మాట ఎప్పుడయినా కాదన్నారా?

తనేదంటే అదే కొని యివ్వటం.. టూర్‌కి వెళ్లాలంటే కాదనకుండా పంపడం ... తల్లి సాధించుతుంది యిదంతా చూసి!

''ఎంత గారాల కూతురయితే మాత్రం అడగటం ఆలస్యం కోరింది యిచ్చెయ్యటమేనా?.. యిక్కడ సాగినట్లు రేపు అత్తవారింటిలో సాగుతుందా?...''

''ఏమంత పెద్ద కోరికలు కోరింది రేఖ? నాకున్నదే యిద్దరు కూతుళ్లు. పెద్దది ఎలాగూ భర్తతో దూరంగా వుంటోంది. రేఖ ఒక్కతేగా మన కళ్లముందు వున్నది? కాదనటానికి మనమేమన్నా బీదవాళ్లమా ఏమిటి? ఇక్కడ లాగానే అక్కడా అడిగింది నెరవేర్చే భర్తనే చూసి రేఖకి పెళ్లి చేస్తాను!'' అనేవారు తండ్రి.

ఈ రోజే తన ఖర్మ కాలి బస్టాపుకి వచ్చింది. ఇంటికి వెళ్లగానే గారేజీకి ఫోన్‌చేసి రాత్రి పదిగంటలయినా లూనా రిపేరయి యింటికిరావాలని గట్టిగా చెప్పుతుంది.

బస్సులో కూర్చున్నా యిదే ఆలోచనలతో సతమతమయిపోతోంది రేఖ. శ్రీనగర్ కాలనీ బస్టాపు రావటంతోనే సీటులో నుంచి నెమ్మదిగా లేచి నిలబడి వున్న మగవాళ్ల భుజాలు తనకి తగలకుండా అతికష్టం మీద బస్సు దిగింది రేఖ.

''హలో!..''

అన్న పిలుపు వినిపించి వెనుతిరిగింది.

అతనే!

కోటీ బస్టాండులో కనిపించినతను. జేబు రుమాలా దొరికిందని చెప్పినతను. జేబు రుమాలా చేతిలోనే వున్నది.

''నేను మీ జేబురుమాలా యివ్వటానికి యిక్కడ నిలబడిలేను. యింకెప్పటికీ ఆ

రుమాలా యివ్వనని చెప్పేందుకే వున్నాను' ' అంటూ ఆ జేబు రుమాలను గాలిలోకి ఎగురవేసి పట్టుకుని ముద్దు పెట్టుకుని తిరిగి జేబులో పెట్టుకుని వడివడిగా నడిచి వెళ్లిపోయి చివరి మేడ గేటు తెరుచుకుని లోపలికి వెళ్లిపోయాడు.

అంటే అతను ఆ మేడగలవారబ్బాయన్నమాట!

ఈ కాలనీలో వుండబట్టే అంత వివరంగా చెప్పగలిగాడు తన విషయాలన్నీను.

ఆ రాత్రి చదువుకునేటందుకు టెక్స్టు బుక్ పేజీలు తీసిపెట్టుకుంది.

అతనే గుర్తు వచ్చాడు రేఖకి!

జేబు రుమాల గాలిలోకి ఎగురవేసి పట్టుకుని ముద్దు పెట్టుకుని జేబులో పెట్టుకున్న సంఘటన గుర్తు వచ్చేసరికి మేనులో ఏదో పులకింత! ఎంత ఛార్మింగ్‌గా వున్నాడు? కనురెప్పలు ఎలా తాటించుతాడో? ఆ చూపులోనే అతని సోయగం అంతా వున్నది. అతని అందమంతా ఆ పెదాల కదలికలోనే కనిపించుతోంది!


ఒక మగవాడిని గురించి ఆలోచించటం రేఖకి యిదే మొదటిసారి. ఏదో తెలియని ఉద్విగ్నత ఆమె మనసులో చోటు చేసుకున్నది. తన జేబు రుమాలను యిస్తానన్నప్పుడు తీసుకోవలసింది. తనది కాదని అబద్ధం ఎందుకు చెప్పవలసి వచ్చింది తాను?..

మనసులో రేఖకి తెలియకుండానే అలజడి ప్రారంభమయింది. కళ్లు మూసుకున్నా తెరిచినా అతని రూపమే! అతని చలాకీ మాటలే కళ్లముందు కనిపించట   విలో వినిపించటం!

ఆ రాత్రి కలత నిద్రే పోయి...

కాలేజీకి లూనా మీద వెళ్లకుండా బస్సు మీద వెళ్లాలని బయటికి వచ్చింది రేఖ.

''నిన్న సాయంత్రం మెకానిక్కుని తిట్టిన తిట్లు తిట్టకుండా ఫోన్‌లో తిట్టావు. నా కాలేజీ టైముకి లూనా యింటి వద్ద వుండాలి! అతను ఎంతో కష్టపడి రిపేరు చేసుకు వస్తే లూనా మీద వెళ్లక!''



తండ్రి మాట పూర్తి కాకుండానే అందుకుంది రేఖ.

"దారిలో ఎక్కడన్నా ఆగిపోతే నేను ఎంత యిబ్బంది పడాల్సి వస్తుంది? నా క్లాస్‌మేట్ కారు తెస్తానంది. మేమిద్దరం కలిసి వెళ్తాం డాడీ!"

అని చెప్పి బైటికి వచ్చిన రేఖ గబగబా బస్సుస్టాండుకి వచ్చింది... అతని కోసం తన చూపుమేరంతా కలియ చూసింది. ఎక్కడా కనిపించలేదు. ఒకవేళ యింతకు ముందు బస్సులో వెళ్లిపోయి వుంటాడు. లేకపోతే తాను ఈ టైముకే బస్టాపుకి వస్తుందని తెలుసు... రాకుండా వుంటాడా? ఎందుకతన్ని గురించి యింతగా ఆలోచించుతున్నది? తనకేమయిందసలు?

తను వెళ్లాల్సిన రెండు బస్సులూ వెళ్లిపోయాయి. అది రేఖ గమనించనేలేద. అతన కనిపించలేదన్న ఆరాటంలో వుండిపోయింది.

మూడవ బస్సులో తప్పనిసరయి వెళ్లింది రేఖ.

ఆ బస్సు కూడా తాను ఎక్కకపోతే క్లాసుకి అటెండ్ కాకపోవటం, ఆబ్‌సెంట్ పడటం, మరురోజు క్లాసు లెక్చరర్‌కి ఎక్స్‌ప్లనేషన్ యిచ్చుకోవటం లాంటి తలకాయ నెప్పులు ఎందుకని బయలుదేరింది.

కోటీలో బస్సు దిగిన తరువాత అతని కోసం ఆ బస్టాపులోనే కాక చుట్టూ కన్నులతోనే వెతికేసింది రేఖ.

"హలో!.." అన్నాడు అతను చిటికె వేస్తూ.

రేఖ.

"మీరు ఆలోచించుకున్నారు కదూ!" నవ్వుతూ రేఖని అడిగాడు.

"లేదు!.. లేదు!" తడబడింది రేఖ గొంతు.

"అబద్ధం చెప్పుతున్నారని మీ కంగారే చెప్పుతోంది. మీరు ఏమి ఆలోచించుతున్నారో? ఎవరిని గురించి ఆలోచించుతున్నారో కూడా చెప్పగలను!"

"చెప్పండి!" ఉత్సాహంగా అడిగింది.

"ఇక్కడ వద్దు! ప్రైవసీ వుండదు. మనలనే ఎలా చూస్తున్నారో అంతా! మీకు అభ్యంతరం లేకపోతే అలా పార్కులోకి వెళ్లి మాట్లాడుకుందాం! ఏమంటారు??" అడిగాడు అతను.

వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోలేకపోయింది రేఖ. కాలేజీకి ఒక రోజు వెళ్లకపోతేనేమి? అనుకుని అతన్ని అనుసరించి పార్కులోకి వచ్చింది. ఎవరూ లేని చోటు చూసుకుని కూర్చున్నారు యిద్దరూను.

"నా వివరాలు కావాలి కదూ??...." అనడిగాడు.

అవునన్నట్లుగా తలపంకించింది రేఖ.

"నా పేరు సుభాష్ చంద్రబోస్! అంత పేరుతో పిలవలేక అందరూ బోస్ అనిపిలుస్తారు. ఇంజనీరింగ్‌పై ఫైనలియర్‌లో వున్నాను. మీరు కూడా బోస్ అనే పిలవవచ్చును. స్నేహంలో వ్యత్యాసాలు వుండకూడదన్నదే నా పాలసీ. అలా పిలుస్తారు కదూ??"

ఉలిక్కి పడి యిహలోకంలోకి వచ్చింది ... పిలుస్తానన్నట్లుగా తలపంకించింది రేఖ

సంతోషంగా!

"మొదటి చూపులోనే మీరు నన్ను విపరీతంగా ఆకర్షించారు. మీ కళ్ళల్లోని బెరుకు, మీ చూపులోని వాడితనం, పెదవి విరుపులో కొంటెతనం నన్నెంతో ఆకర్షించా యి. మిమ్మలను ఒక్కరోజయినా చూడం దే వుండలేని స్థితికి వచ్చాను..."

రేఖ మనసు ఉప్పొంగిపోయింది ఆ మాటలకి! బోస్‌కి తనంటే అంత యిష్టం కాబోలు! అంతెందుకు? తానెంత బాధ పడింది అతన్ని మరలా చూడలేదని! అనుక్ష ణం అతన్ని గురించే ఆలోచించుతోంది! అంటే యిద్దరం ఒకరినొకరి గురించి తలుచుకుంటూ వున్నామన్న మాట! ఎంత విచిత్రం??

"నాది పిచ్చి ప్రేమ అనుకుంటున్నారా? నన్నొక పిచ్చాడి క్రింద జమకట్టకండి! ప్లీజ్ రేఖా! ఐ లవ్‌యు రేఖా! ఐలవ్ యు రేఖా!"

రేఖ కుడిచేతిని తీసుకుని ముద్దు పెట్టుకుంటూ గబగబా అనేశాడు బోస్!

బోస్ తన చెయ్యి పట్టుకోవటంతోనే వళ్ళంతా పులకింతల మయమయిపోయింది రేఖకి. మగవారి స్పర్శ యింత మధురంగా వుంటుంది కాబోలు! అనుకుంది. అతని చేతిని తన చేతిలోకి తీసుకున్నది "ఐ లవ్ యు బోస్!" అంది తమకంతో!

కొంత సేపటికి ఆ చేతులు విడిపోయి తిరిగి భుజాల మీదకి చేరుకున్నవి.

ఈ స్నేహం పార్కు వరకే పరిమితం కాలేదు. ఆ తరువాత సినిమాలకి షికార్లకి, హోటల్లో పార్టీల వరకూ పెరిగిపోయింది. వారిద్దరి పరిచయం.


ఒకరోజున బోస్ అన్నాడు రేఖతో.

"రేపు నేను కాలేజీలో జాయిన్ అవ్వాలి .. ఈ రాత్రికే బయలుదేరి మణిపాల్ వెళ్లిపోతున్నాను. యింతలో తిరిగి రానిక!"

"అమ్మో!" అంది గండెలమీద చేతులు ంచుకుని!

"నాకూ నిన్ను వదిలి వెళ్లాలంటే

## యుద్ధం



"యుద్ధాలవల్ల కలిగే నష్టాలేంటో చెప్పరా చింటూ!" ప్రశ్నించాడు టీచర్.

"ఇంట్లో జరిగే విషయాలు బయట చెబితే తాట వలిచేస్తామని మా మమ్మీ, డాడీ చెప్పారు సార్!" అమాయకంగా చెప్పాడు చింటూ.

– గొంటు శ్రీనివాస
(కిడమి)

చాలా బాధగానే వున్నది. నీకు దూరమయి నేను చదవగలనా? నిద్రపోగలనా?''

''వెళ్లకుండా యిక్కడ వుండే మార్గం లేదా బోస్?...''

''ఎందుకు లేదు? ఓ యిరవై వేలు ఫీజు కట్టేస్తే ప్రజంట్ వేస్తారు. అంత డబ్బు నా దగ్గర లేదు. మా నాన్నగారు యివ్వరు.. కాలేజీకి వెళ్లమనే అంటారు!''

''నేను యిస్తాను ఆ డబ్బు!...'' తొందరగా అంది.

''ఎలా?...''

''మా నాన్నగారివి అడిగి!''

''మా నాన్న ఎంతో మీ నాన్నా అంతే! అసలు ఈ నాన్నలందరూ యింతే! పిల్లల మనసులు అర్థం చేసుకోరు. మీ నాన్నని అడిగితే మన పరిచయం పుటుక్కుమంటుంది. మనం యిలాగే వుండాలంటే ఒక్కటే మార్గం!''

''ఏమిటో చెప్పు బోస్!'' ఆత్రుతగా అడిగింది.

''చేస్తానంటేనే!...''

''నీ కోసం ఏమయినా చేస్తాను!...''

''నీ చేతిమున్న ఆ బంగారపు గాజులు, నీ మెడలో వున్న ఆ గొలుసు అమ్మితే ఇరవై వేలు వస్తాయి. ఆ డబ్బు కాలేజీకి పంపేసి యిక్కడ మనం జాలీగా వుందాం.. ఏమంటావు?

''మా అమ్మా వాళ్లకి తెలుస్తుంది. అవి నేను రోజూ పెట్టుకునేవి. మెడకీ చేతులకి లేకపోతే అనుమానం వస్తుంది..''

''రాకుండా మానేజ్ చెయ్యి! లేకపోతే మీ అమ్మకి తెలియకుండా బీరువాలో యింకా డబ్బుగాని బంగారంగాని వుంటే తీసుకురా! నువ్వు తీశావని ఎవరూ అనుకోరు. పనివాళ్లమీద పోతుంది!''

బోస్ యిచ్చిన సలహా బాగానే నచ్చింది రేఖకి. తాను దొంగతనం చేయటమా? అని ఒక్క క్షణం ఆలోచించింది. బోస్ కోసం తనేమయినా చేస్తుంది. డబ్బులు యివ్వకపోతే బోస్ తనకి దూరమయిపోతాడు. అతను లేనిదే తను ఒక్క క్షణం కూడా వుండలేదు.

బోసు చెప్పిన ప్రకారమే తల్లి బీరువాలో నుంచి పది కాసుల బంగారు గొలుసు తీసుకువచ్చి యిచ్చింది రేఖ.

వారం రోజులు రేఖని ముద్దుమురిపాలతో మనసు నింపేశాడు బోస్.

''కాబోయే బావమరిదికి ఉద్యోగం యిప్పించితేనే మీ చెల్లాయిని చేసుకుంటామంటున్నారు. అలా ఉద్యోగం యిప్పించలేని పక్షంలో అతని చెల్లెలుని నేను వివాహమాడాలన్న షరతు పెట్టారు. అలా చేసుకుంటే ఒకరికి మరొకరు యిచ్చి పుచ్చుకోవటాలు వుండవని, ఆ అమ్మాయినే చేసుకోమని మా నాన్నగారు తెగ పోరుతున్నారు..''

''నువ్వేమన్నావు బోస్?'' ఆత్రుతగా అడిగింది రేఖ.

'నిన్ను వదులుకోవటం నాకిష్టం లేదు. ఆ సంబంధం కాదనుకోవటానికి నా చెల్లెలు జీవితం ముడిపడి వున్నది. మా నాన్నగారి మాట వినకపోతే నాకు ఆ యింటిలో స్థానం వుండదు. చెల్లెలి పెళ్లి కాకుండా చేశానన్న అప్రతిష్ట నాకు మిగులుతుంది. ఏమి చెయ్యాలో నాకేమీ పాలు పోవటం లేదు

''నన్ను అన్యాయం చేయకు బోస్!'' రేఖ బేలదే అయింది ఆ క్షణంలో!

''నా కంఠంలో ప్రాణం వుండగా నీకు అన్యాయం చేయటంగాని, నిన్ను కాక వేరే మరొకరిని చేసుకోవటంగాని జరుగదు. అందుకే మరో ప్లాన్ వేస్తున్నాను!''

''ఏమిటది? త్వరగా చెప్పు!...''

బోస్ మాట్లాడకపోయేసరికి తిరిగి రేఖే అంది!

''మనిద్దరం ఎక్కడికయినా లేచిపోదామా? నేను అందుకూ సిద్ధం!''

''ఛా!.. పిరికివాళ్లలాగా లేచిపోవటమా? అలా చేస్తే మనం మనంగా నిరూపించుకోవాలంటే ఏదో ఒక దారి! అంటే? కాబోయే మా బావగారికి మీ నాన్నగారితో ఉద్యోగం వేయించాలి!''

''అదెంత పని! మా డాడీ నా కోసం నిముషంలో చేయించుతారు!''

''నువ్వనుకున్నంత తేలిక కాదు! ఆ ఉద్యోగానికి చాలా గట్టి పోటీ వుంటుందట. ఇంటర్వ్యూ రేపు సోమవారమే! ఇదిగో ఇంటర్వ్యూ కార్డు. ఎలా చేయించుతావో ఏమిటో?'' అంటూ కార్డు ఫోటో స్టాట్ తీసుకువచ్చి రేఖకి ఇచ్చాడు.

ఎలాగయితేనేమి తండ్రిని బతిమాలి ఆ ఉద్యోగం అతనికే వచ్చేటట్టు చేయించగలిగింది రేఖ.

కూతురు మాట కాదనలేకను, ఈ ఉద్యోగం అతనికి రాకపోతే నా స్నేహితురాలి పెళ్లి ఆగిపోతుందని చెప్పటంతో, ఒక ఆడపిల్ల జీవితం పాడవకూడదని ఎన్నడూ ఎవరినీ అడగని ఆ పోలీసు కమీషనర్ కూతురు చెప్పిన మాటలు నమ్మి అతికష్టం మీద ఆ ఉద్యోగం ఖాయపర్చారు.

తనకీ బోస్‌కీ వివాహం అయిపోయినంతగా సంబరపడిపోయింది రేఖ. వారం రోజులు రేఖను అంటిపెట్టుకునే తిరిగాడు బోస్. మాటలతో చేష్టలతో ఇంద్రలోకంలోకి తీసుకెళ్లి పోయాడు రేఖని.

బోస్ లాంటి అందమైన వ్యక్తి తన భర్త

## పారితోషికం



*మార్లన్ బ్రాండో (అమెరికా) సూపర్‌మేన్ చిత్రంలో ఒక అతిథి పాత్ర నటించడానికి 16 కోట్ల రూపాయలు పారితోషికం తీసుకున్నాడు. తీరా చూస్తే ఆ పాత్ర సినిమాలో 40 నిముషాలు మాత్రమే. మొత్తం చిత్రం నిర్మించడానికి 40 కోట్ల రూపాయలు ఖర్చయిందట.*

– డాక్టర్ ఆళ్ల

అవటం కంటే అదృష్టం మరొకటి వుంటుందా తనకి? నెమ్మదిగా ముందు తండ్రికి చెప్పి వప్పించితే చాలు! ఆయనే తల్లిని కూడా వప్పించుతారు. తాను ఏమి అడిగితే కాదన్నారు కనుకా? బోస్‌ని చేసుకుంటానంటే కాదనటానికి?

రేఖ మనసు ఆఘమేఘాలమీద తేలిపోతోంది. కాలేజీ, చదువు అన్నా మునుపటి శ్రద్ధ లేదు. ఒకరోజు వెళ్లితే నాలుగు రోజులు సెలవు. రేఖకి బోస్‌తోటే ప్రపంచం అయిపోయింది. అతను చాలాచాలా మంచి వ్యక్తిత్వంగలవాడుగా రేఖ మనసులో ముద్రపడిపోయింది.

ఆ తరువాత బోస్ రేఖతో చెప్పి మరో ఇద్దరికి ఉద్యోగాలు వేయించగలిగాడు. ఈ ఉద్యోగాలు వేయించటానికి తండ్రి వప్పుకోకపోతే భోజనం మాని సత్యాగ్రహం చేసింది

కూతురు పస్తులుండటం చూడలేక తప్పనిసరయి తనే దగ్గర వుండి చెప్పి ఆ ఉద్యోగాలు ఇప్పించారు పోలీసు కమీషనరు. కూతురు కోసం తాను, తన స్థానాన్ని దిగజార్చుకుంటున్నందుకు బాధపడని రోజు లేదు. అలాగని కాదనటానికీ లేదు. అన్నం వెంటనే అన్నం తినకుండా సత్యాగ్రహం చేయటంలో తను దిగిరాక తప్పటం లేదు... అసలు రేఖ ఆంతర్యం ఏమిటో ఆ తండ్రికి అర్థం కాలేదు. అర్థం చేసుకునేటంత టైం కూడా లేదు ఆ తండ్రికి.

ఆ తరువాత బోస్ నాలుగు రోజుల వరకు రేఖకి కనిపించలేదు. ఇంత హఠాత్తుగా ఎక్కడికి వెళ్లాడో? అని ఆశ్చర్యపోయింది. తనకి చెప్పకుండా ఎక్కడికీ వెళ్లడు.. ఏదో అత్యవసర పనులుంటేనే వెళ్లి వుంటాడు అనుకుంది.

అతనితో కలిసి సినిమాలు షికార్లు, హోటల్సులో పార్టీలతో అలవాటయిన రేఖకి కాలేజీలో క్లాసులో కూర్చుంటుంటే చెప్పలేని వెలితి; పరమ బోర్‌గా వున్నది. బోస్ కోసం ఎదురు చూడని క్షణం లేదు. బస్సు స్టాపులో గంటల తరబడి వుండి అతని కోసం వెతికేది. ఈ ఎగ్జామ్స్ అయిన తరువాత తండ్రితో చెప్పి బోస్‌ని వివాహమాడాలన్న దృఢ సంకల్పంతో వున్న రేఖకి బోస్ యింత హఠాత్తుగా, కనీసం తనతోనయినా చెప్పకుండా వెళ్లిపోయాడంటే?

తలుచుకుంటున్న కొలదీ రేఖలో దుఃఖం పొర్లిపోతోంది. పగలూ రాత్రిళ్లు బోస్ నామస్మరణే!

ఒకరోజున తల్లి బీరువా అంతా వెతుకుతుంటే రేఖకి పై ప్రాణం పైనే పోతుందన్నంత భయం వేసింది.

తల్లి వెతికేది తను తీసిన బంగారపు గొలుసు కోసమని అర్థమయింది. తను పట్టుపడకుండా అనేక విధాలుగా ఆలోచించుకుంటోంది.

"ఏమిటమ్మా వెతుకుతున్నావు?" తెలియనట్టుగా అడిగింది.

"పెద్ద గొలుసు కనిపించుట లేదు రేఖా!..."

"మీ మహిళామండలి స్నేహితురాళ్ల కెవరికో మోడల్ కావాలంటే ఇచ్చి మరిచి పోయి వుంటావు!" అంది తన తెలివికి తనే మురిసిపోయింది రేఖ.

"ఇచ్చానంటావా?.. అలా ఇచ్చినట్టు గుర్తు లేదే?''

"నీ కసలే మతిమరుపు. గుర్తు తెచ్చుకో! లేకపోతే బీరువాలోని గొలుసు ఏమవుతుంది?...''

రేఖ అలా అనే సరికి ఆ తల్లి ఆలోచనలో పడిపోయింది.

"హమ్మయ్యా!...'' అనుకుంది రేఖ గండం గడిచినందుకు.


ఒకరోజున రేఖ బస్టాపులో బస్సు దిగేసరికి బోస్ ఎదురు చూస్తూ వున్నట్టు నిలబడి వున్నాడు. బోస్‌ని చూడగానే రేఖకి ప్రాణం తిరిగి వచ్చినట్లయి అతన్ని అక్కడే నిలబెట్టి అనేకానేక ప్రశ్నలు కురిపించింది. ఇక్కడ కాదు; అని పార్కులోకి తీసుకెళ్లాడు.

రేఖ అడుగుతున్న ప్రశ్నలకి జవాబుగా అన్నాడు.

"ఇన్ని రోజులు నేను కనిపించలేదని కంగారు పడతావని వచ్చాను. అవతల నేను చాలా బిజీగా వున్నాను... సాయంత్రం వచ్చి తీరుబడిగా అన్ని విషయాలు చెప్తాను. నా పర్సు కొట్టేశారు. నీ దగ్గిర డబ్బు ఏమయినా వున్నదా?'' అవడిగాడు అటు ఇటు చూస్తూ.

"ఓ యాభయి రూపాయలే వున్నాయి!'' అంది పర్స్ తీస్తూ.

"అవి చాలవు గాని నీ చేతి గాజులు ఓ జత యివ్వు! తిరిగి సాయంత్రానికి వస్తూ తెస్తాను. చాలా అవసరం. అన్నట్టు మన పెళ్లి సంగతి కూడా ఈ సాయంత్రమే ఆలోచించాలి! ఆలస్యం చేస్తే నీకే నష్టం!...'' అంటూ రేఖని మాటల్లో పెట్టి మైమరపించి ఆమె తీసి యిచ్చేంత వరకూ ఆగకుండానే తనే రేఖ చేతిన వున్న ఆరు బంగారు గాజులలో రెండు బంగారు గాజులు తీసుకున్నాడు. వేలిన వున్న డైమండ్ రింగ్ కూడా నెమ్మదిగా తీసుకుని జేబులో వేసుకున్నాడు. రేఖ పరవశించి పోయేలా తియ్యని కబుర్లు చెప్పి టైమయిందని నెమ్మదిగా అక్కడ నుంచి జారుకున్నాడు.



మరలా రేఖ బోస్ కోసం ఆ సాయంత్రం నుంచి ఎదురు చూడటమే పనయింది. ఈసారి వారం రోజులయినా కనిపించలేదు. దిగులుతో అన్నం కూడా సరిగ్గా తినటం లేదు. ఉదయం సాయంత్రం అతని కోసమే మరలా బస్టాపుల్లో ఎదురు చూడటం అలవాటయిపోయింది. ఈసారి బోస్ రావటంతోనే పట్టుకుని తండ్రి దగ్గరకు తీసుకువచ్చి తమ పెళ్లి జరిగేటట్టు చూడాలి! అప్పుడు యింకెక్కడికీ చెప్పకుండా వెళ్లడు. .. అతని అందమే అందం! ఆ అందమే తనను పట్టి బంధించింది... అంత అందమైన భర్తను పొందిన తనను తన క్లాస్‌మేట్స్ ఎంత ఈర్ష్య పడతారో? తన పెళ్లి ఎంత వైభవంగా జరుగుతుందో?.. అవన్నీ కళ్లముందే ఊహించుకుంటోంది.

"మీ అక్క వస్తున్నదట. స్టేషన్‌కి వెళ్లి తీసుకురా!" అంది తల్లి.

"నేనా?" అంది రేఖ.

"నువ్వే! వెళ్లి తీసుకురా! మీ డాడీ కారు పంపారు వెళ్లు!" అంది.

ఇంక తప్పదన్నట్లుగా వెళ్లింది కారులో! పోలీసు కమీషనర్ గారి కారు కాబట్టి పోలీసు డ్రస్‌లోనే వుంటాడు డ్రైవర్. ఇద్దరికీ ప్లాట్‌ఫారం టికెట్లు కొని స్టేషన్‌లోపలికి వెళ్లారు. అప్పుడే వచ్చి ఆగిన ట్రైన్‌లోంచి రేఖ అక్క దిగింది. అదే ట్రైన్‌లో నలుగురు పోలీసుల మధ్య చేతికి సంకెళ్లు వేయబడి వున్న బోస్‌ని చూసి కనురెప్ప మూయటం మరిచిపోయింది ఆశ్చర్యంతో! బోస్ కూడా రేఖను చూసి; చూడనట్టుగా తలతిప్పుకున్నాడు.

"ఏం జరిగింది?.." ఒక పోలీసుని అడిగింది ఆపి. అప్పటికే మిగతా ముగ్గురూ బోస్‌ని తీసుకుని జనరల్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లారు.

"మీ కెందుకమ్మా!" అన్నాడు ఆ పోలీసు.

"నాకు అతన్ని గురించిన వివరాలు కావాలి! నేను పోలీస్ కమీషనర్ గారి అమ్మాయిని!... ఎందుకతన్ని అరెస్టు చేశారు?"

పోలీసు కమీషనర్‌గారమ్మాయిని అనేసరికి అతను అటెన్షన్‌లో నిలబడి శాల్యూట్ చేసి గబగబా చెప్పసాగాడు!

"అతనొక పెద్ద గజదొంగ. రెండు బాంకు దోపిడీ కేసుల్లో నేరస్థుడు. అనేక మందికి ఉద్యోగాలు ఇప్పించుతానని వేలల్లో డబ్బులు వసూలు చేసి నలుగురైదుగురికి మాత్రమే ఉద్యోగాలు ఇప్పించాడట. మిగతా వాళ్లు కేసు పెట్టారు. తనొక ఇంజినీయరేనని ఓ పెద్ద ఇండస్ట్రీయల్‌కి జనరల్ మానేజర్ గారమ్మాయిని పది లక్షల కట్నంతో వివాహం చేసుకుంటానని, తనకి అవసరమని అయిదు లక్షలు తీసుకుని పారిపోయాడు. నిరుద్యోగులు, ఇండస్ట్రీయలిస్టు కంప్లయింట్ ఇచ్చారు. ఇప్పటికి దొరికాడు. రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించుతున్నాం. ఇంత పెద్ద మోసగాడిని పట్టుకోవటం నా సర్వీసులో ఇదే మొదటిసారి! ... వస్తానమ్మా!" అంటూ అతను జనరల్ కంపార్టుమెంటులోకి వెళ్లిపోయాడు

ఆకాశంలో నుంచి ఒక్కసారే ఢమేల్

మరలా రేఖ బోస్ కోసం ఆ సాయంత్రం మంచి ఎదురు చూడటమే పనయింది. ఈసారి వారం రోజులయినా కనిపించలేదు. దిగులుతో అన్నం కూడా సరిగ్గా తినటం లేదు. ఉదయం సాయంత్రం అతని కోసమే మరలా బస్టాపుల్లో ఎదురు చూడటం అలవాటయిపోయింది. ఈసారి బోస్ రావటంతోనే పట్టుకుని తండ్రి దగ్గరకు తీసుకువచ్చి తమ పెళ్లి జరిగేటట్టు చూడాలి! అప్పుడు యింకెక్కడికీ చెప్పకుండా వెళ్లడు. .. అతని అందమే అందం! ఆ అందమే తనను పట్టి బంధించింది... అంత అందమైన భర్తను పొందిన తనను తన క్లాస్‌మేట్స్ ఎంత ఈర్ష్య పడతారో? తన పెళ్లి ఎంత వైభవంగా జరుగుతుందో?.. అవన్నీ కళ్లముందే ఊహించుకుంటోంది.

''మీ అక్క వస్తున్నదట. స్టేషన్‌కి వెళ్లి తీసుకురా!'' అంది తల్లి.

''నేనా?'' అంది రేఖ.

''నువ్వే! వెళ్లి తీసుకురా! మీ డాడీ కారు పంపారు వెళ్లు!'' అంది.

ఇంక తప్పదన్నట్లుగా వెళ్లింది కారులో! పోలీసు కమీషనర్ గారి కారు కాబట్టి పోలీసు డ్రెస్‌లోనే వుంటాడు డ్రైవర్. ఇద్దరికీ ప్లాట్‌ఫారం టికెట్లు కొని స్టేషన్‌లోపలికి వెళ్లారు. అప్పుడే వచ్చి ఆగిన ట్రైన్‌లోంచి రేఖ అక్క దిగింది. అదే ట్రైన్‌లో నలుగురు పోలీసుల మధ్య చేతికి సంకెళ్లు వేయబడి వున్న బోస్‌ని చూసి కనురెప్ప మూయటం మరిచిపోయింది ఆశ్చర్యంతో! బోస్ కూడా రేఖను చూసి; చూడనట్టుగా తలతిప్పుకున్నాడు.

''ఏం జరిగింది?..'' ఒక పోలీసుని అడిగింది ఆపి. అప్పటికే మిగతా ముగ్గురూ బోస్‌ని తీసుకుని జనరల్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లారు.

''మీ కెందుకమ్మా!'' అన్నాడు ఆ పోలీసు.

''నాకు అతన్ని గురించిన వివరాలు కావాలి! నేను పోలీస్ కమీషనర్ గారి అమ్మాయిని!... ఎందుకతన్ని అరెస్టు చేశారు?''

పోలీసు కమీషనర్‌గారమ్మాయిని అనేసరికి అతను అటెన్షన్‌లో నిలబడి శాల్యూట్ చేసి గబగబా చెప్పసాగాడు!

''అతనొక పెద్ద గజదొంగ. రెండు బాంకు దోపిడీ కేసుల్లో నేరస్థుడు. అనేక మందికి ఉద్యోగాలు ఇప్పించుతానని వేలల్లో డబ్బులు వసూలు చేసి నలుగురైదుగురికి మాత్రమే ఉద్యోగాలు ఇప్పించాడట. మిగతా వాళ్లు కేసు పెట్టారు. తనొక ఇంజినీయరేనని ఓ పెద్ద ఇండస్ట్రియల్‌కి జనరల్ మానేజర్ గారమ్మాయిని పది లక్షల కట్నంతో వివాహం చేసుకుంటానని, తనకి అవసరమని అయిదు లక్షలు తీసుకుని పారిపోయాడు. నిరుద్యోగులు, ఇండస్ట్రియలిస్టు కంప్లయింట్ ఇచ్చారు. ఇప్పటికి దొరికాడు. రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించుతున్నాం. ఇంత పెద్ద మోసగాడిని పట్టుకోవటం నా సర్వీసులో ఇదే మొదటిసారి! ... వస్తానమ్మా!'' అంటూ అతను జనరల్ కంపార్టుమెంటులోకి వెళ్లిపోయాడు

ఆకాశంలో నుంచి ఒక్కసారే ఢమేల్

మంటూ వేలమీద పడిపోయినట్లయింది రేఖ! కాళ్ళక్రింద నేల క్రుంగిపోతున్నట్లు, తాను అగాధంలో పడిపోయినట్లు... కళ్లు తిరుగుతుంటే గట్టిగా కళ్లు మూసుకున్నది.

తను ప్రేమించింది; తాను ఏం చెప్తితే ఆ ప్రకారం చేసింది; అతని కోసం యింటిలో దొంగతనం చేసింది.. అదీ చాలనట్టు తన చేతులకున్న బంగారపు గాజులు, డైమండ్ రింగ్... తను అతని ఆకర్షణలోపడిపోయి ఎంతగా మోసపోయిందీ ఒక్కసారి గుర్తు తెచ్చుకుని బావురుమన బోయి; సామాను దింపించుకుంటున్న తన అక్క ఎక్కడ చూస్తుందోనన్న భయంతో బలవంతంగా ఆపుకున్నది.

తన అందాన్ని ఆకర్షణగా పెట్టి బ్రతుకుతున్న బోస్ లాంటి వ్యక్తులను నమ్మటం ఎంత తెలివి తక్కువో అని యిప్పుడు బాధపడుతోంది రేఖ.

*

